ఇంటింట దీపావళి

చిత్రం: శ్రీ మీనెట్టి అచ్యుతరావు.

దీపశిఖ

శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు

సరుల గుండెల ప్రళయ
నాట్యమాడెడి ఇరులు
పురివిచ్చగా - కాంతి
పృథ్వీతలిన్ బర్వ
వెలిగించరా సఖా!
వెలలేని దీపశిఖ!

దళితజన దవికల
తారాడు దీకట్ల
పోకార్చురాకాసు-
ధాకరుండుదయించ
వెలిగించరా సఖా!
కలధౌత దీపశిఖ!

బ్రతుకుపై పగబూను
వెతలనెడి సర్పముల,
హతమార్చి సౌభాగ్య
లతికలా వర్ధింప
వెలిగించరా సఖా!
విషహరణ దీపశిఖ!

మత వైరమున చీలి
శత విచ్ఛిన్నగు జాతి
నతుకు సూత్రము మాన
వాళి సఖ్యతగాగ
వెలిగించరా సఖా!
స్నేహార్ద్ర దీపశిఖ!

ప్రదేశ భాషల
పితృతుల్య కాముల
విడచి మమతల నేర్చి
గడప తెన్నుల జూప
వెలిగించరా సఖా!
అనురాగ దీపశిఖ!

భయదాత్రి సందోర-
మయమైన జగతిలో
కమనీయ కారుణ్య
సమిత వ్యాపింపగా -
వెలిగించరా సఖా!
త్యాగవిధు దీపశిఖ!

సమర రాక్షస దంష్ట్రి
సంఘాత పరితప్త
హృదయాలలో వెల్గు
లుదయించ, నదియించ
వెలిగించరా సఖా!
కళ్యాణ దీపశిఖ!

నిఖిల మానవలోక
నిగళ విచ్ఛేదనా -
సుఖ శాంతి సౌందర్య
ముకురములు వికసించ
వెలిగించరా సఖా!
విక్రాంతి దీపశిఖ!



నివాళి

చిత్రం: శ్రీ ఆవుల వెంకటమునిగారు.

తారాజువ్వ

రచన: శ్రీ కామేశ్వరరావు

తారాజువ్వొకటి ఆకాశం మీదికెగసింది. ఆఫీసునుంచి ఇంటికొచ్చి, వాకిట్లో మందంమీద వెల్లకిలా పడుకుని, ఆకాశంలోకి చూస్తూ ఏదో ఆలోచిస్తున్న సుందరానికి ఇక రెండు రోజుల్లో దీపావళి వుందన్న సంగతి మళ్ళీ జ్ఞాపకానికొచ్చింది. ఒక దశాబ్దం వెనకైతే ఆ రోజున అంత తీరుబడిగానూ, హుషారుగానూ కూర్చునే వాడా సుందరం? చిన్న (తెనూ గుమ్మా పెట్టుకుని, మూతికారం, బొగ్గులూ, సున్నమూ, గంధకమూ, ఓడలా తూస్తూనో, పటాలకి మూతికారంలో మూడోపంటు పేరు పాలుపంటూన్న రామంతోడబ్బాలు తూనో: పక్కవాడు చూతికారం పాడిచేసి అమ్ముతున్నాడుగదా అని కొంటే-అందులో ముగ్గు కలిపేశాడని చిందులు తొక్కుతూనో, పేడబిళ్లలు దాచేసిన సరళని పట్టుకుని వీపు చరుస్తూనో ఒక్క నిముషమైనా తీరికలేకుండా భోజనానికి అమ్మమ్మ లేస్తుంటుంటే లేవకుండా ఉండేవాడు. పండుగకి పదిహేను రోజుల ముందునుంచి నాగులచవితి వెళ్ళిపోయేదాకా ఇల్లంతా ఓ జాతరగా మారి ఉండేవాడు. కాని ఇప్పుడు...!

సుందరం చాలా తక్కువ పడుకున్నాడు. పడుకున్న రోజుముందు నుంచి కడలాలనికూడా లేదు. ఆఫీసునుంచి ఇంటికి రాగానే కాఫీ యివ్వడం అలవాటని భార్యా కొండమ్మ. కుర్రవాడు అన్నం తినలేదు. ఆ మిగిలిన పాలు అవ్వాళ్ళకు (రాడికిచ్చినందువల్ల కాఫీ లేకపోయింది సుందరానికి. శలవు రోజుల్లోకూడా వచ్చి పని చేయమని పిలిచేశారు హుషారు. పిల్లలకి ఏమీ కొనలేదని ఉపదేశం చేసింది కొండమ్మ. రాంబాబూ, పద్మరాణి ఏమన్నా బయలు అడుగుతుంటే, ఇటు ఆఫీసునుంచి లగులుతుంది. సామాన్యంగా వెంకట్రావు పడుకుంటే చప్పుడు చేసేవాడు. కాని ఇప్పుడికి రెండు నెలల నుండి వెంకట్రావు ఉద్యోగ ప్రయత్నాన్ని డమేనాని ఇవ్వడం కుదరలేదు. ఎలా యిస్తాడు? పట్టణ జీతానికి, అయిదుగుర్లకి సరిపడడంలేదు. ముగ్గురు పిల్లలు కాగా కొండమ్మ మళ్ళీ నెల తప్పింది. కాళ్ళవాపు, నీరసం ఆమెకి. హార్లిక్సు ఇవ్వమంటాడు డాక్టరు. మందివ్వమంటాడు సుందరం. బాగుపడ్డ కొనడానికి సుందరంవద్ద డబ్బులేదు. డబ్బు త్వరగా ఇవ్వడే, అసలు యివ్వడేమోనని డాక్టరుకి భయం. వీళ్ళిద్దరికి మధ్యా కొండమ్మ నీరసించిపోయి పనీ పాటా చేసుకోలేకపోతూంది. దీన్ని హరించి పోతోందిఆమెకి. అంతనేపూ ఈవిషయాలేఆలోచిస్తూ పెద్దపిల్లలక్ష్మిని జోకొడుతున్నాడు సుందరం. లక్ష్మి అమ్మమీద యెన్నో చెబుకూ అలాగే సుందరం పక్కన పడుకుంది. పొయిగు వాళ్ళు దివ్యం అప్పు తీర్చమన్నారని వాళ్ళతో పోటాడిందట. చిన్న బిందెతోనీళ్ళు తెమ్మని నిబంధనపెట్టి యెత్తేసి, ఇంట్లో కొచ్చి ఏడుస్తూ కూర్చుందట - నిండింట్లో.

సుమారు రాత్రి ఎనిమిది గంటలై వుంటుంది. వంట అయిందో లేదో తెలియదు. కిరుక్కుందామని లేచేసరికి లక్ష్మి బావుకమంది. జోకొడుతున్నాడు సుందరం. ఎప్పటి లక్ష్మి నిద్దరపోయి. పట్టు వాసంలో దోమలుబాస్తే పెట్టి పన్నెండ్ల పడుకోనియ్యవు కెక్కి వాళ్ళంటో పటాసు కాయ అమ్మమ్మ వెనకకి పిల్ల తుళ్ళిపడ లేచి తండ్రిని కావలించుకుంది.

పక్కవాళ్ళ పిల్లలు రాలుగాయిలు. చెడ్డ అల్లరి చేస్తారు. తన పిల్లలే అయ్యుండి, వీపుమోత మోగించేవాడే సుందరం. మూడురోజులు దీపావళి అమావాస్య ఉండగా ఇప్పట్నుంచే తెగ కాల్చేస్తున్నారు, పటాసులు. వాళ్ళేం - ? డబ్బున్నవాళ్లు. ఏరోజు కారోజు పిల్లలు పటాసులు కాల్చి పారవ్యయడం; వాళ్ళన్నా కిమ్మనకుండా కొనియివ్వడం. ఎంత డబ్బున్నా తగలేసుకుంటూరా? మొన్న హారాత్తుగా సినిమా కెళ్ళాలని బుద్ధి పుట్టింది. ఓ రూపాయి బయలదరపని భార్యని పంపించాడు సుందరం. తీసుకొచ్చేసున్నారు. ఆరాత్రే వాళ్ళంతా సినిమా కెళ్ళారు. అందులో వాళ్ల పెద్దపిల్ల - పెద్దపిల్ల కాంతం, దాన్ని చూస్తే సుందరానికి పొగ్గలు పంట. ఉన్నాడు-అవ్వాళ్ళ దానికి పుట్టినరోజుట. వాళ్ళింట్లో లాడూలు చేసుకొన్నట్టున్నారు. రేపంటే నిద్రపోకుండా జుట్టు ఓ చేత్తో తడుపుకుంటూ, ఆ పిల్లవాళ్ల డాబాపైన, జాడా ఓ చేత్తో పట్టుకుని అంటూ గెంతుతేస్తూవుంటే ఎందుకో సుందరానికి చూడాలని బుద్ధిపుట్టింది. బాగాగు. మాగ్గూ అలా ఓ క్షణం నిలబడ్డాడు. కాంతం, సుందరం పేపు లాడూ చూపిస్తూ "ఫూహూయ్" అంది. వెళ్ళిపోయా, వెళ్ళిపోయా వెక్కిరిస్తూ "పవ్వెవ్వె" అని వెక్కిరించింది. అందుకని దాన్ని చూస్తే సుందరానికి పొగ్గుమంట.

వాళ్ళ పెరట్లో అలికిడి తెగ్గిట్టుంటే పట్నం అంతా అలికిడి తెగ్గినట్లుంది. లక్ష్మి సుందరం బుజంమీద నిద్రపోయింది. దాన్ని మంచంమీద పడుకోబెడుతూ 'ఏమేవ్' అని కేకేశాడు-సుందరం. పడుక్కున్నాడోయేమో? ఇంత పిసరూ ఓర్మీలేదు. ధైర్యంలేదు.

2

ఆ సమయంలో - అంటే కిడుపుతో పున్నప్పుడు యెప్పుడూ సంతోషంగానూ, మంచి మంచి ఆలోచనల్తోనూ తేల్తూ, తిరగమని సుందరం పలహాయిచ్చాడు కొండమ్మకి. బాధిగుండ అయిపోయిందని తొల్నాడుకొండమ్మ సుందరంతో చెప్పింది. డబ్బులేకేలేదు సుందరం. అప్పు దొరక్కకాఫీ చెట్టులేదు కొండమ్మ. సుందరం దెబ్బలాడాడు. ఆమాత్రం యింట్లో ఆడవాళ్ళు పట్టుకోకపోతే కడవడం కష్టమనీ, అందుకోసమే ఆడవాళ్ళం దరూ చదువుకోవాలనీ, విజ్ఞానవంతులు కావాలనీ ఇంట్లోఓటెత్తిచ్చి, వీధిలోకి వెళ్ళిపోయాడు.

కొండమ్మకి తన తల్లి తండ్రీమీద ఎంతో కోపంవచ్చింది; ఎన్నో మంచి సంబంధాలు కాదని యీ సంబంధం చేసినందుకు. అయితే, పెళ్ళినాటికి కొండమ్మకి ఎనిమిదో యేడు నడుస్తూంది. పెళ్ళి అంతటికీ పల్లకీ ఎక్కుడరెగడమే చాలా సరదాగావుంది. అంతే బోధపడింది కొండమ్మకి. ఆ పెళ్లిలో కనపడ్డ ఈ మనిషి, సుందరం కార్యంవరకూ అయిపులేదు. కొండమ్మ తండ్రి ఓయేడు పండుకి అల్లుణ్ణి పిలిస్తే, ఏదో ఆటంకంవల్ల సుందరం వెళ్లలేదు. తిర్యాత్తర్వాత "రానివాళ్ళని పిలవ్వేదు కా?" అని సుందరం మామగారు మరిపిలవలేదు. "పిలవని చేరంటం చెప్పనివిండూ" అని సుందరం మరి వెళ్ళనూలేదు. సుందరం మామగారు పోయింతర్వాత సుందరమే వెళ్లి కార్యం చేసుకున్నాడు పెద్ద పిల్ల కడుపుని పడేదాకా కొండమ్మకి సుందరానికీ మధ్య ఏమీ పొసుపులు లేకుండా వెళ్ళిపోయింది. నెలలు నిండుతూన్నకొద్దీ ఆయనకి కోపం హెచ్చవుతూ వచ్చింది. చివరకు పురుడొచ్చిన రోజున అసలు మనిషి జాడే తెలియలేదు. పురుడొచ్చేదాకా అత్తగారూ, మామగారూ కొండమ్మకి లోటూ కలగనివ్వలేదు. పీనుంతం, ఎన్నెమ్మకోకా నూడిదలూ,అన్నీయథావిధిగా జరిగాయి. లక్ష్మి పుట్టింది ఆడపిల్ల గనక బాలసార చెయ్యనక్కర్లేదన్నారు కొండమ్మ మామగారు. నేనే చేసుకుంటూనన్నాడు సుందరం. చేసుకోమన్నాడుతండ్రి. "ఒట్టి నే ఎట్లా చేసుకుంటాను? నాది నాకిస్తే చేసుకుంటాన"న్నాడు కొడుకు. "ఆస్తి అంతా స్వార్జితం. తాతలు గడించిందేమీ లేదన్నాడు తండ్రి

దాంతో ఆ ఎల్లటూరు వొదిలిపెట్టి యీ గుమస్తావుద్యోగం సంపాదించి చేసుకొస్తూడు సుందరం. ఏ పేటా సంసారం పెరగడం, పుడుతులూ, మాసులూ, రోగాలూ, కొట్లాటలూ, దానాదేనా మెల్లగా నా గొడవలు అప్పు పెరిగింది. అప్పులో అప్పు ఓ పనిచూ పాయలు తెచ్చి, పిల్లలకి రెండు గౌనులూ, రెండు లాగులూ కొని పారేస్తే వాళ్ళమొర తీరిపోతుందంటే వింటేనా? తనలేదు. సుందరానికీ లేదు. లేకపోయినా ఫర్వాలేదు. పొరుగింటిపిల్లలు కొత్తబట్టలు కొనుక్కుని అవి చూపిస్తూవుంటే పిల్లలు తెల్లముఖాలు వేసుకుని నుంచున్నారు.

పొరుగువాళ్ళ పటాకీలు చూసి "కాంతం అక్కయ్యా ఒక్క అగ్గిపుల్ల పెట్టవూ?" అని రెండోపిల్ల గౌరి అడిగితే వాళ్ళు పొంతకపిరి గొట్టి నంతపని చేస్తూవుంటే, కొండమ్మ కడుపు తరుక్కు పోయింది. లక్ష్మిని, గౌరిని ఇంటికి వెళ్ళి పోరమ్మని ఒక్కకేకపెట్టి, వాళ్లురాగానే అలాంటి వాళ్ళింటి కెళ్ళినందుకూ, అడుక్కుని తినేవాళ్ళలా అగ్గిపుల్లు అడిగినందుకూ గౌరిని వీపుమీద చరిచింది. ఆ కోపం తెగ్గాక కొండమ్మ గుండెల్లోంచి కెరటాలుగా దుఃఖం ముంచుకొచ్చేసింది. వెర్రిముండ! గౌరి! గౌరిని కొట్టినందుకు, నిర్దోషిని శిక్షించినందుకు కొట్టిన ఈ చేతులు విరిగి పోయినా పాపంలేదు. కాలిపోయినా పాపంలేదు." గౌరిని ఆ చేతుల్తోనే దగ్గరగా తీసుకుని, బాధపడుచుకొని ఏడ్చింది కొండమ్మ. ఎక్కడ లేని నీరసం ఒక్కమారు కొండమ్మని ఆవహించింది. అల్లాగే చాపమీద పడుక్కుని నిద్రపోయింది. చంటివాడు ఉయ్యాలలో పడుకున్నాడు.

ఈస్థితిలో వాకిట్లోనుంచి సుందరం గదిలోకి వచ్చాడు. గదిలోని నిశ్శబ్దతను చీల్చుకుంటూ ఏవో శబ్దాలు వినపడ్డాయి. అతని భార్య కొండమ్మ, కూతురు గౌరి, లక్ష్మి, ఇంటివాడూ అందరూ, తమ సంసారపంతా, తమ తమ రెండు చేతులూ తన వేపుజాపి ఏమో అడుగుతున్నారు. ఏమిటి వాళ్లడోది? అన్నం, బట్ట, సౌఖ్యం. నిలబడలేకనడ్డికి చేతులానించాడు సుందరం.

సుందరానికి పాతికేళ్ళు నిండలేదు. ఇంతలోనే ఇంత ముసలాడెల్లా అయ్యాడు? ఆ ముసలి సుందరం ఆసమయంలో ఎన్నో నిర్ణయాలు చేసుకున్నాడు- తనకొడుకుకి ఉద్యోగం కానిదే పెళ్ళిచేయ్య కూడదనీ, ఆడపిల్లల్ని కూడా చదివించి ఉద్యోగాల్లో ప్రవేశపెట్టాలనీ ఇలాంటివే ఇంకా యెన్నో...



దీపావళి వేడుకలు

చిత్రం: శ్రీ పెట్టూరి పూర్ణానందశర్మ.

విశాలాంధ్ర

చదువరులకు
చందాదార్లకు
రచయితలకు
చిత్రకారులకు
కవులకు
ప్రకటన దారులకు

ఇవే
*
మా
దీపావళి
శుభాకాంక్షలు